"చెప్పేది-చేసేది"

చిన్నకథ

రచన
శ్రీ రావెళ్ల హనుమంతరావు

అరకప్పు కాఫీ త్రాగినందులకుగాను హోటల్ యజమానికి రెండణాలు దర్శించుకొని హోటల్‌నుండి బయట పడ్డాను. నెట్టుమని పదిగజాలు పడిచానో లేదో! ఎదురుగా వస్తూన్న అపరిచిత వ్యక్తి పలుకరించాడు.

"నమస్కారం. కవిగారు బులాసాయేనా?"

ప్రతి నమస్కారం చేస్తూ బులాసాయేనని సమాధానం చెప్పాను. కాని... వాలో నేను తర్కించుకొంటూనే వున్నాను.

"ఈ అపరిచిత వ్యక్తి ఎవరు? ఎంతో వినయంగా నమస్కారం చేసి, మరెంతో ఆప్యాయంగా కుశలప్రశ్న లడిగా డెందుకు?"

హృదయంలో చెలరేగిన ప్రశ్న సరంపర భావాలు మొఖంలో గూడా కనిపించా యనుకొంటాను. వెంటనే అతనన్నాడు.

"మీరు న న్నెరుగరు. కాని... నేను మిమ్మల్ని బాగా ఎరుగున్నాను."

ఈ మాట వినేసరికి గుండె గుబేలు మరిది. మెదడు గతుక్కుమంది. బాగా ఎరిగున్నా నంటున్నాడు. కొంపదీసి ఇంటికి లోజనానికి వస్తానని అర్థరు వేయడుగదా?

నా ఆలోచనలకు అంతరాయంకలిగించుతూ అతనే మళ్ళీ అన్నాడు.

"బాగా ఎరుగున్నానంటే అర్థం- నేను మీకు దగ్గరగాగాని, దూరంగాగాని బంధువునగాదు. స్నేహితుని అంతకంటే గాదు. ఇక మిగిలింది. మీలో వ్రతికా పరిచయం మాత్రమే. మీరు వ్రతికల్లో వ్రాస్తూన్న కథల్ని శ్రద్ధగా చదువుతున్నాను. మీ హృదయంలో నున్న విశాల భావాల్ని నూతన భావాల్ని ఆబ్యుదయ భావాల్ని లేశిని ద్వారా కథల్లో వ్రాస్తుంటారు. మీ కథల ద్వారా మీ భావాల్ని ఎరిగున్నాను. కనుక మిమ్మలను బాగా ఎరుగున్నట్లుగా మాట్లాడుతూన్నాను క్షమించండి."

"ఇందులో క్షమించవలసినంత తప్పిద మేముంది?" అతనికి సమాధానం చెబుతూన్నపుడు వాలో కించిత్ గర్వాతిశయంతో గూడిన భావన తళుక్కుమని మెరిసింది.

"నేను గొప్ప కథకుడను. అనేక వ్రతికల్లో నా పేరు తళ తళ మెరిసెడి అక్షరాలతో పడుతుంది. ప్రతి దినమూ అనేకమందికి నూతన సందేశాల నందజేస్తూంటాను. నేను కవిని."

ఇద్దరమూ సంభాషించుకోవడం వాలో నేను మాట్లాడుకోవడం. ఇంతలోనే భిక్షగా డొకడు వచ్చాడు.

ఒక చేతిలో మట్టి మూకుడు. మరొక చేతిలో వగిలి పోయిన నానంపుల్ల, చిరిగి జీరందారై పీలికలు పీలికలుగా వ్రేళ్ళాడుతూన్న బట్టలు. వుడ్డిన తర్వాతనే చమురు — సంస్కారము లేరుగని జుట్టు, ఒంటినిండా మట్టి, మనిషిని చూస్తేనే అసహ్యం గలుగుతోంది.

మద్రాసు కేసినో

రెండవ వారము

రోజూ 3 ఆటలు, మ 2, సా 6, రా 8-45 గం.

వినోదావారి మహత్తర చిత్రరాజము

కన్యాశుల్కము

(తెలుగు)

పాత్రలు—ఎస్ టి రామారావు

టెండర్ నోటీస్

ఆంధ్ర పబ్లిక్ వర్క్స్

డిపార్టుమెంటు

పని పేరు:— నెల్లూరు టౌన్‌లో రిజర్వు పోలీసు బెటాలియన్‌కి 31 నివాస గృహములు 4 వరుసలలో నిర్మించుట.

పై నామకరణం చేసిన పని 9-11-55 తేదీ 4 గంటలవరకు నెల్లూరు సూపరింటెండింగ్ ఇంజనీరు గారి ఆఫీసులో "లంప్ సమ్" కాంట్రాక్టు ఫారములో సీల్డు టెండరు తీసికొనబడును. తెల్కెవ వివరములు సూపరింటెండింగ్ యింజనీరువారిక వ్రాసి తెలిసికొనవచ్చును.

టెండరు డాక్యుమెంట్ ధర

భానుము ఆఖరు లేదీ 30-10-55

టెండరు డాక్యుమెంట్ ఖరీదు

వేల్యుటాక్సుతో సహా రూ. 5-1-3

టెండరు ధరావతు గుమ్మం రూ. 2,500/-

అదనపు హామీ గుమ్మం రూ. 2,500/-

సూపరింటెండింగ్ యింజనీరు,
నెల్లూరు సర్కిల్.

CONCESSION
AT LESS THAN HALF PRICE
Each Gtd. 5 Years.
Alarm Time Piece 30/13/
Pocket Watch 30/12/-

No.11 Size 7½"
5 Jewels Superior 56/-25/-
15 Jewels Rolled gold 80/-35/-

No.13. Size 9½"
Water Proof
15 Jewels Stainless steel 80/-37/-
17 Jewels Stainless steel 90/-44/-

No.14. Size 8½"
15 Jewels Rolled gold 70/-30/-
5 Jewels Miraj 42/-19/-
H. DAVID & CO.
POST BOX No-71424 CALCUTTA

కాలమైంది. ఆ కథను వ్రాయునవు డనుకొన్నాను. ఈ కథను చాలా బాగా వ్రాస్తూన్నాను. సంపాదకులు దీన్ని వెంటనే ప్రచురించుతారు. పారితోషికాన్ని గూడా వంపించుతారు. పారితోషికం రాగానే పసి పిల్లవానికి పాల డబ్బా తేవాలి. అలాంటి కథను ఆరునెల లైనతరువాత సంపాదకులు మొన్నటి వారం పత్రికలో ప్రచురించారు. ఆ పిల్ల పెద్దదై పోయింది. మరొక పిల్ల పుట్టే పరిస్థితులు గల్గాయని కూడా ఇంట్లో చేరిన ఇరుగు పొరుగు అమ్మలక్కలు గుసగుసలాడుకొంటున్నారు. పత్రికా సంపాదకుల మీద రవ్వంత కోపంకల్గింది. వెంటనే నాకు నేనే సమాధానం చెప్పుకున్నాను.

"వారుమాత్ర మేమిజేస్తారు? కో...అంటే... కోటి కథలు. ఎన్నింటిని ప్రచురించగల్గుతారు? నా ఆలోచనలోనేనుండి పరధ్యానంగా ముందుకు నడచిపోతోయాను. అపరిచితవ్యక్తి అంతటలో పదిలేయలేదు. నా వైపుకు అడ్డుకరకంగా చూస్తూ ప్రశ్నించాడు:

"మరి... మీరుజేసిన పనేమిటి?"

"నన్నేమిజేశాను?" ఎదురుప్రశ్న వేశాను.

"ఇంతకుముందు మీరు కాఫీహోటల్‌కు వెళ్ళలేదా?"

"వెళ్ళాను."

"కాఫీసేవించి హోటల్‌నుండి బయటకొచ్చిన తరువాత మిమ్మల్ని భిక్షగాడు ధర్మమడుగలేదా?"

"అడిగాడు."

"ధర్మంవేయకపోగా అతన్ని మీరు దూషించలేదా?"

"నాకు గుర్తులేదు. అయినా! అది నాన్యంతర విషయం. దానితో మీకు సంబంధ మేమిటి?"

అతను వ్యంగ్యంగానూ, వెటకారంగానూనవ్వుతూ అన్నాడు:

"అవును. అది మీ వ్యంతవిషయం. మీ వ్యంతవిషయాలతో మరేమీ పనిలేదు. కాని... మా విషయాలలో మీరు జోక్యం కలిగించుకోవచ్చును. మిమ్మల్ని మీ కథలో దుర్మార్గులుగానూ, నరరూప రాక్షసులుగానూ, హృదయశూన్యులుగానూ, దయారహితులుగానూ వర్ణించవచ్చును. మేము మాత్రం మిమ్మలనేమీ ఆడుగగూడదు. అదేమంటే, మేముగూడా ధనలేమితో బాధపడుతున్నామంటారు. అరకప్పుకాఫీతోనే సంతృప్తిపడినామంటారు. ఈ సమాధానం బీదవాని సంతృప్తి పరుస్తుందా?"

ఏ నిముషానికైనా కరుణ గలుగకపోతుందా? ఏ సిగరెట్టుకోసమో జేబులో చేయిపెటే నపుడు సిగరెటు పెటే తోబాటు ఒకకాణీ రాకపోతుందా? దాన్ని నా అక్షయపాత్రలో వేయకపోతారా? అనెడి ఆశతో, ఆలోచనతో తదేకధ్యానంగా చూస్తూన్నవు. భిక్షగా డన్నాడు:

"అంతా అంతే బాబు! చెప్పే దొకటి. చేసే దొకటి. చెప్పేది చేయరు. చేసేది చెప్పరు."

భిక్షగాడి మాటలవగానే అపరిచితవ్యక్తి వికెలినవ్వాడు. కవిగారికి పరాభవంజేసినట్లుగా గర్వపడ్డాడు. అంతేగాని "అంతా అంతే బాబు! చెప్పే దొకటి చేసే దొకటి. చెప్పేది చేయరు. చేసేది చెప్పరు" అని అన్నమాట తనకుగూడా వర్తించుతూనేవుందని భావించలేకపోయాడు. ఇక నీ పీడను ఎంత తొందరగా వదిలించుకుంటే అంత మంచిదని నేను కఠినంగా అన్నాను:

"నీవు ఎక్కా కమ్యూనిష్టులా గున్నావు"

"అయితే కావచ్చును."

అతను చెప్పిన సమాధానం నా కాశ్చర్యాన్ని కలిగించింది. సామాన్యమైన ఆశ్చర్యాన్నిగాదు. అపరిమితమైన ఆశ్చర్యాన్ని గలిగించింది. ఇంతకు ముందన్నమాట ఎంత కోపాన్ని గల్గించిందో, ఇది అంతకంటే అధికమైన ఆశ్చర్యాన్ని గలుగజేసింది. ఈరోజుల్లో సామాన్యవ్యక్తిని చూసి నీవు కమ్యూనిష్టులగున్నానంటే అతను కాదు...కాదంటూ వస్తుతాడు. ఈ మంత్రాన్ని వినడంతోనే అతనిలోనున్న దురుసుతనం అంతరించిపోతుంది. మరి తన మాటేమిటి? వెంకె సమాధాన మేమిటి?

"కమ్యూనిష్టునట... నేను... కమ్యూనిష్టును అవును. గట్టిగా మాట్లాడేవారి నందర్నీ ఇలాగే అంటాను. అతనిదేవిధంగా గొణుగుకొంటూ వెళ్ళిపోయాడు. అపరిచితవ్యక్తికి సంబంధించినంత వరకు పీడ వదిలిపోయింది.

కాని... అతనితో జరిగిన సంభాషణ. దాని నాధారంగా దీనుకొని భిక్షకు డన్నమాటలు నాహృదయంలో బాణంవలె గుచ్చుకొని బాధపెడుతూనే వున్నాయి. ఆ సమయంలో నాకు నే నీవిధంగా సమాధానం చెప్పుకోవాలని ప్రయత్నించాను:

"భిక్షకుడు రాజకీయనాయకులకు— కవులకు మధ్యనున్న తేడా గ్రహించలేకపోయాడు. ఎన్నికలకు ముందు రాజకీయనాయకులు ప్రజలవద్ద కెళ్ళినప్పుడు చేసిన వాగ్దానాలు, గెలిచినతరువాత చెప్పిన గంభీరోపన్యాసాలు, గెలిచినతరువాత అనుసరించిన స్వార్థపుకుట్రలు విటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని అతనావిధంగా అనివుంటాడు. ముఖ్యంగా నున్నికల్లో ఎన్నికలలో పట్టణాపెద్దలు కాల్పగట్ల మీద గుడిసెలేసుకొని నివసించేవారిదగ్గరకు, చెట్ల కింద నివసించేవారిదగ్గరకు వెళ్ళి చెప్పే తీయని మాటలు. ఎన్నికలో జయాన్ని సంపాదించిన మరునాడే పల్లికోస్థలాల్లోనున్న ఇళ్ళు పీకేయాలని చేసే గల్జంతులు. అనుభవించివుండడంవలన అత నావిధంగా అనివుంటాడు."

సమాధానం బాగానే వుంది. కాని... నాకే సంతృప్తి గల్గించలేదు. ఎందుచేతనంటే! భిక్షకుడు ఎక్కడనో వున్న రాజకీయనాయకుల నన్నాడని ఎందుకు భావించాలి? చెప్పింది చేయువలసినబాధ్యత, నేనేంది చెప్పవలసినబాధ్యత వున్నది. ఒక్క రాజకీయ నాయకులేనా? మిగిలినవారికి చెప్పనట్టి ఆశయాలను నిత్యజీవితంలో అనుసరింపవలసిన అవసరం లేదా? చక్కని ఆశయాలతోనూ, మంచిమంచి ఆదర్శాలతోనూ పాటలు— వద్యాలు నవలలు — నాటకాలూ— కథలు వ్రాయడంతో కవుల బాధ్యత తీరిపోయినట్లేనా? కవులు తమ లేఖినిద్వారా సంఘాని కిస్తున్న సందేశాన్ని నిత్యజీవితాచరణంలో అనుసరించి చూపవలసిన అవసరం లేదా?

నాలో నేను తర్కవితర్కాలు చేసుకొంటూ పెట్టుకొన్నట్లు చేరాను. తిరిగి అక్కడ ప్రత్యక్షమవ్వడం తెలుసుకోదానికి నీలుగా ఒక నమ్మగమ్మని నయ్యాడు భిక్షగాడు. మామూలు పదవే పాడుతున్నాడు.

"బాబూ! కాస్త ధర్మం."

వచ్చినవాడు మా ఇద్దరి చుట్టూ తిరుగుతూ ప్రార్థించుతూన్నాడు.

"ధర్మ ప్రభువులు. బాబు లొక రాగి దమిడీ వ్వండి. నిన్న భోజనం లేదు. ఇవ్వార గూడా లేదు..."

అపరిచిత వ్యక్తి ఎవరో వచ్చి అకస్మాత్తుగా పలుకరించి, నన్ను, నా కథల్ని పొగడుతూంటే మధ్య ఈ శనేమిటి? భిక్షగాని వైపుకు తిరిగి కోపంతో అన్నాను:

"పో... ముష్టి వెధవా? కాఫీ హోటల్ దగ్గర ఇంతకుముం దొకసారి చెప్పాను. బుద్ధి లేదూ? మనిషైనవాడికి ఒక్కసారి తెలిసే బుద్ధి రావాలి."

అపరిచిత వ్యక్తి అన్నాడు: "మీరు వ్రాసిన కథలు చాలా సత్రికల్లో వస్తూంటాయి. ఎప్పుడూ అదేవనిగా వ్రాస్తూంటారనుకొంటాను. సాహిత్య రంగంలో మీరు బలే మంచి కృషి చేస్తున్నారు."

"దాని కేమొచ్చింది లెండి" పైకి నేను సమాధానం చెప్పాను. కాని లోపల మనసు పోరాడుతూనే వుంది.

"తెలివి తక్కువ తనంగా అలా అంటారేమిటి? మీరు చేస్తూన్న కష్టానికి దక్కేఫలితం ఇదేనాయె. మీ కథల్ని ప్రచురించుకొంటూన్న పత్రికలయజమానులు కథకు పదిరూపాయలిచ్చేందుకు భాధ పడుతూంటారు. అయినవుడు పాతకు లిచ్చేది పాడగ్గాక మరేముంటుంది? అంతే గాదు. కథలు వ్రాయడంలో నీవు రవీంద్రనాథటాగూరివి, ప్రేమచందువి. అబ్బాస్‌వి. ముల్కరాజ్ ఆనంద్‌వి, కిషన్ చందర్‌వి. అయినవుడు అంత తెలికగానూ, తెలివి తక్కువగానూ మాట్లాడుతూ వెందుకు?"

మరల అతనే అన్నాడు: మొన్నటి వారం పత్రికలో ప్రచురితమైన మీ కథ చాలా బాగుంది.

"ఏ కథ?" ఎదురు ప్రశ్న వేశాను.

"భిక్షగాని కథ. చాలా బాగుంది."

నా కీసారి నిజంగానే గర్వమేసింది. ఎందుచేతనంటే, ఆ కథను చాలా శ్రద్ధగా వ్రాశాను. దానికొరకు నా శక్తినంతా ధారవోశాను. వాస్తవానికి అదింకనూ బాగుండవలసింది. అయితే, ఆ రోజున ఇంట్లో మిసెస్‌గోల ప్రారంభించింది. పసిపిల్లవానికి పాలడబ్బా అయిపోయిందట. తనకు బట లేవట. ఇంకేమేమో!

కథా రచయితల కున్నటువంటి బాధలన్నీ పాఠకులకు తెలియవు. ఇటువంటి యాతనాబాధలే గనుక లేకుండగా వుంటే! ఇంకెంత బాగా కథలు వ్రాసేవాడిని! కాసేపు నేను ఊహాప్రపంచంలో విహరించాను. అకస్మాత్తుగా ఏదో ఒక పత్రికా సంపాదకులు నా కొక వదివేలు రూపాయలు పంపించినట్లు, అందులో వేయి రూపాయలు ఖర్చుచేసి ఇంటి మరమ్మతు చేయించినట్లు, భార్యా పిల్లలం బట లకు తదితర నిత్యజీవితావసర వస్తువులకు అయిదు సందర రూపాయలు ఖర్చు చేసినట్లు, పత్రికల చందాలకు, పుస్తకాలకు అయిదు వందల రూపాయలు ఖర్చు చేసినట్లు, ఖరీదుగల రేడియో సెట్టుకు బజార్లు యిచ్చినట్లు ఊహాగానంలో పడ్డాను. నేను కటు కొంటూన్నా గారిమేడల్ని కూల ద్రోస్తూ అపరిచిత వ్యక్తి అన్నాడు:

"కథలో మీరు వర్ణించిన వర్ణన బహు చక్కగా వుంది. వ్యాపారస్థులు — షాపుకార్లు — ఉద్యోగస్తులు — తలిదండ్రులు ఇంటి వద్దనుండి బాగా ధనాన్ని పంపించుతూంటే చదువుకొనేందుకని వచ్చి బజార్ల వెంట తిరుగుతూన్న విద్యార్థులు మందలు మందలు గానూ, గుంపులు గుంపులుగానూ కాఫీ హోటళ్ళల్లో ప్రవేశించడం కడుపు నిండా తినడం, లేస్‌మని త్రేపుతూ బయటకు రావడం, బయటనున్న కుంటివాడు ధర్మం బాబూ అని ప్రార్థించడం. హోటల్‌నందు రూపాయలకు రూపాయలనే మింగేసిన బొజ్జయ్యలు బయట బిచ్చగానికి కానీ కూడా వేయకపోవడం, వర్ణన, శైలి—అన్నీ గూడా బలే బాగున్నాయి."

నిజమే. ఈ కథను వ్రాసి పంపించి చాలా

(4 వ పేజీ తరువాయి)

క్రమబద్ధ పత్రాల మీద ఈ లేదీలు వ్రాసి పంచుతారు. ఉత్పత్తి శాఖవారు, ఉత్పత్తి కంట్రోల్ శాఖవారు నిర్ణీత కార్యక్రమం ప్రకారం నిరంతరం పని సాగిపోయేట్టు చేయడానికి కృషి చేస్తూ ఉంటారు.

కాలహరణ నివారణ శాఖవారు ముడి సరుకు సకాలంలో అందేట్టు చూస్తూ, నిర్ణీత సమయంలోగా ఆయా ప్రక్రియ పూర్తికావడానికి ఏవైనా అవరోధాలుంటే వాటిని వెంటవెంటనే తొలగించడానికి కృషి చేస్తూ ఉంటారు. విడిపడిగా ఆయా ప్రక్రియలు ఏ దశలో ఉన్నాయో వివరంగా సూచించే ఆయా కార్యక్రమ పత్రాలే కాకుండా, మొత్తం పనులన్నీ ఏ విధంగా సాగుతున్నదీ సమగ్రంగా వివరించే ఆమూలాగ్ర కార్యక్రమ పట్టిక కూడా ఒకటి ఎప్పటి కప్పుడు రచించబడుతూ ఉంటుంది. ఈ పట్టికలను బట్టి పని క్రమంగా సకాలంలో జరిగేట్టు చూసుకోడానికి వీలవుతుంది. అంతే కాక, మన భారం అన్ని యంత్రాల మీద సమంగా పరిక్షయం అయేట్టు చూసుకోవలసి వుంటుంది. ఇందుకు కూడా ఈ పట్టికల రచన ఎంతో తోడ్పడుతుంది.

పని పాటవం

ఏయే ప్రక్రియలను ఎంతెంత గడువులోగా పూర్తిచేయాలని అధికారులు నిర్ణయించారో వాటిలో ఆ పని పూర్తి కావడానికి పట్టిగా ఎంత కాలం పట్టిందో గంటలే పట్టు చూచి, ఆలస్యం జరిగితే ఆ ఆలస్యానికి యంత్రి లోపం, కార్మికుని పనితనం లోపం, పరికరాల లోపాలు, వస్తువుల లోపం వగైరా వివిధ కారణాలలో అసలైన కారణాలేవో పరిశీలించి, ప్లానింగ్ శాఖవారు ముందు ముందు ఆ విధంగా పనిపాటవం తగ్గకుండా తగు చర్యలు తీసుకుంటారు. విదేశాలనుంచి దిగుమతి చేసుకొన్న రైలువెట్టెలకంటే స్వదేశంలో తయారుచేసుకున్న రైలు పెట్టెలు బాగా లోకగా నుండి, ఈ పరిశ్రమ లాభసాటిగా వుండవలంటే, అది ముఖ్యంగా ప్లానింగ్ శాఖవారి పని పరిధిలోనే నిక్కచ్చిగా జరిగి తీరవలసి వస్తుంది. ప్రతి బర్రు పట్టుకు మెయ్యి ఖర్చులో పనిపెడుతూ, ప్రతి బర్రు పట్టుకు నిక్షేపంగా పనియోగపడేట్టు చూడవలసి వారి. కావలసిన బర్రు వివరాలన్నీ త్వరలో అట్టి పట్టుకు ప్రత్యక్షమవ్వడం తెలుసుకోదానికి వీలుగా ఒక నమ్మగమ్మని నయ్యాడు భిక్షగాడు. మామూలు పదవే పాడుతున్నాడు.

"బాబూ! కాస్త ధర్మం."

ఈసారి జేబులోకి చేయి వెళ్ళింది. కానీ వెళ్ళినట్లుగానే బయటకొచ్చేసింది.

ఎంతసేపు వెదకినా జేబులో దానికేమీ దొరకలేదు. అసలుంటేగదా... దొరకడానికి. పేడ్వుంటే అది అరకప్పుకాఫీతో మరొకరి గల్లాపెట్టెలోకెళ్ళిపోయింది. జేబు ఖాళీ.... గనుక చేయికూడా ఖాళీగానే చచ్చేసింది. పట్టిచేతిని వాడికి చూపించులూగానే చేతిని పోరా అన్నాను.

నా జేబులో చేయిపుచ్చుంతనరకు ఆశాపూరిత నయనాలతో అదేనని నా వంకచూసిన భిక్షగాడు ఏమీ లేదు పొమ్మనమనేసరికి నిరాశతో నిట్టూర్చుతూ మరొకవ్యక్తి దగ్గరకెళ్ళిపోయాడు. నేను నెమ్మదిగా పార్కులోపలికి ప్రవేశించాను. అక్కడ పెద్ద విగ్రహం. అచ్చంగా మహాత్మాజీ వచ్చి నిలబడినట్లుగానే వుంది. ఆ విగ్రహంముందు నిలబడి యీవిధంగా ప్రార్థించాను:

"నీవు కావాలని కలలుగన్న రామరాజ్యం' రానే రాదా? మా బాధలు తరించిపోవా? తినేందుకు తిండి లేక, ఉండేందుకు ఇల్లులేక— కట్టుకొనేందుకు బట్టల్లేక— చేసేందుకు పనిలేక ప్రజలీ విధంగా వస్తుబాధలను భరించవలసిందేనా? కరువు-కాటకాలకు గురియై 'అన్నమో రామచంద్ర!' యని అలమటించవలసిందేనా?"

మహాత్మాజీ విగ్రహం నా ప్రార్థనను విన్నదో! లేదో! స్పష్టంగా చెప్పలేను. కాని... పార్కులోనున్న రేడియోమాత్రం నా ప్రార్థనను విని నా కోర్కెను మన్నించినట్లుగా మాట్లాడేసింది.

"ప్రభుత్వం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఒకకోటీ యిరవైలక్షలమంది నిరుద్యోగులకు పని చూపించుతుంది. ప్రతినెలనత్సరమూ నూటిక్షి అయిదువందలు జాతీయాదాయం పెరిగేదానికి కృషిచేస్తుంది."

కోటీ ఇరవైలక్షలమందిలో నేనుకూడా తప్పనిసరిగా వుంటాననే ఆశతో ఇంటికి బయలుదేరాను...

దాల్మియా అరెస్టు గాథ

లోక్ సభలో ప్రశ్నల వర్షం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30—గడచిన ఆదివారం శ్రీ రామకృష్ణ దాల్మియా అరెస్టు కావడాన్ని సంగతి కేంద్ర మంత్రిపర్షదులకు, ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి దేశ్‌ముఖ్‌కు మాత్రమే తెలుసునని పండిట్ నెహ్రూ నేడు లోక్ సభలో ప్రశ్న వర్షంవరకు సమాధానంగా అన్నారు.

శ్రీ దాల్మియా అరెస్టుకుముందు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి దాల్మియా నగర్‌కు వెళ్ళిరావడాన్ని విమర్శిస్తూ వేసిన ప్రశ్నలకు పండిట్ నెహ్రూ పై విధంగా సమాధాన మిచ్చారు.

తనకు, ఆర్థిక మంత్రికీ తప్ప మరెవరికీ అరెస్టు సంగతి తెలియన్నారు. శ్రీ టి. టి. కృష్ణమాచారి దాల్మియా నగర్‌కు వెళ్ళడం బీహార్‌లోని పరిశ్రమలను గురించి తెలుసుకొనడానికి బీహార్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పర్యటనలో భాగమని అన్నారు.

దాల్మియా నగర్‌లోని పరిశ్రమలతో శ్రీ దాల్మియాకు ప్రస్తుతం సంబంధంగాని, శ్రద్ధగాని లేదని తెలుస్తున్నది.

ఆర్థికమంత్రి కూడా దాల్మియా నగర్‌కు వెళ్ళుతారా అని ప్రశ్నించగా, లేదని ప్రధాన సమాధానం చెప్పారు.

శ్రీ జి. పి. సిన్హా:— దాల్మియా దుర్విని యోగం చేసిన రెండు కోట్ల రూపాయలు శ్రీ శాంతి ప్రసాద్ జైన్ ఇస్తానన్న మాట నిజమేనా?

డిప్యూటీ స్పీకరు: ఈ విషయమై కోర్టులో కేసు విచారణలో వుంది ఈ ప్రశ్నను అనుమతించవచ్చునో లేదో నాకు తెలియదు

శ్రీ సిన్హా: భారత్ ఇన్సూరెన్స్ కంపెనీలు స్వాధీనం చేసుకొనడానికి ప్రభుత్వం ఒక నిర్ణాహకుని నియమించిన మాట వాస్తవమేనా?

డిప్యూటీ స్పీకరు:—అనకు ప్రశ్న కు దీనికి సంబంధం లేదండి

శ్రీ డి. ఎన్. తివారీ:—ప్రైవేటు పరిశ్రమలను ప్రభావిగావి, ఆర్థిక మంత్రిగావి, వాణిజ్య పరిశ్రమల మంత్రిగావి మామూలుగా చూడగూడదని, తెరవగూడదనికచ్చితమైనవుత్తరువు ఉండడం నిజంకాదా? అయినప్పుడు మంత్రి దాల్మియానగర్‌కు వెళ్ళడానికి కారణమేమి?

ప్రధాని:— అలాటి వుత్తరువు లున్నట్లు నాకు తెలీదండి.

కలకత్తాకు తుపాను దెబ్బ

కలకత్తా, సెప్టెంబర్ 30—పశ్చిమబెంగాల్, ఒరిస్సా తీరాలకు నేడు తుపానుదెబ్బ తగిలింది. రైల్వే, వాణిజ్య పేన్, ఎయిర్ పేన్ అధికారులకు ముందుగానే జాగ్రత్త కార్యక్రమాధికారులు హెచ్చరిక చేశారు.

ఉదయంనుంచి పరిగాలితో ఉంధర ప్రారంభమైనందున పల్లపుప్రాంతాలలో నీళ్ళు నిలిచి, రాకపోకలకు అవరోధం కలిగింది. బ్రిటిష్ ఓవర్ సీస్ ఎయిర్ పేన్ కార్పొరేషన్ వారి విమానం ఒకటి డమ్ డమ్ విమానాశ్రయానికి వచ్చేసరికి మబ్బులపట్ల వున్నందున దిగబోయేముందోలీ టవర్‌కు దీగానలోయింది కావి పై మానికుడు తెలివి తేటలతో స్వప్రవర్తించి ప్రమాదం తప్పించాడు. 40 మైళ్ళ వేగంతో గాలివాన కొట్టింది. బాలసోర్ నాలుగు గంటలలో 16 దుక్కులపట్టం కురిసిందని పెలిఫోన్, టెలిగ్రాఫ్ తీగెలు తెగిపోయినవని తెలిసింది.

జపాన్‌లో ఉప్పెన

టోకియో, సెప్టెంబర్ 30—దక్షిణ జపాన్ దీవులలో విమోషుకోస్ నగరంలో ఉప్పెన వెంటనే విరుచుకొని ముంచెత్తినందున 18,000 మంది పౌరులు ఇళ్ళను నిరాశ్రయులైనవి ప్రకటించబడింది.

ఈశాన్య సరిహద్దు కొండజాతుల అభివృద్ధి

ప్రత్యేక శ్రద్ధవహించవలెనని నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30—ఇండియాలోని ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో ముందుగా పరిష్కరించవలసిన సమస్య అక్కడి కొండజాతి ప్రజలలో విశ్వాసం కలిగించి, భారతీయులో తమకూ భాగం వున్నదని, భారతదేశంలో తమకు గౌరవస్థానం కలదని వారు గుర్తించేటట్లు చేయడమేనని ప్రధాని పండిట్ నెహ్రూ ఒక "రహస్య నివేదిక"లో పేర్కొన్నారు

1952 లో ఈశాన్య సరిహద్దు ప్రాంతాలలో పర్యటించిన పిమ్మట పండిట్ నెహ్రూ ఈ నివేదిక తయారుచేశారు అక్కడి కొండజాతులవారితో వ్యవహరించవలసి వచ్చినపుడు పదేశాంగ కార్యకర్తలు ఈ నివేదిక మార్గదర్శకంగా వుండగలదని ఉద్దేశించబడింది.

జనవరి బడ్జెట్‌పై లోక్ సభలో చర్చజరిగినప్పుడు 1954 మార్చి 24 వ తేదీన ప్రధాని నెహ్రూ చేసిన వాగ్దానం పురస్కరించుకొని నేడు లోక్ సభలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ఆ నివేదిక ప్రతిని సభ్యులకు అందజేశారు.

పండిట్ నెహ్రూ నివేదికలో ఇంకా యిలా పేర్కొన్నారు:

"కొండజాతులవారి సమస్యను కేవలం ప్రభుత్వ యంత్రాంగం దృష్యా కాక జీవకారుణ్య దృష్టితో, మానవతతో పరిశీలించడం అవసరం. ప్రభుత్వ యంత్రాంగపు దృక్పథమే అనుసరించబడినందున కొండజాతులలో విశ్వాసం కొంత కొరవడింది. సంయోగ అధికారులు వియమించబడి, సవ్యమైన దృక్పథం అనుసరించబడితే ఈ లోపం పుండకోడదని నేను విశ్వసిస్తున్నాను. పార్వతీయుల అభిమతానికి విరుద్ధంగా కొత్త చర్యలు తీసుకోబడుతున్న సూచనలు కూడా లేవు.

"ఈశాన్య పరిహద్దు ప్రాంతంలో నేను పర్యటించినప్పుడు ఎంతో వ్యత్యాసం గల గల వర్గాలను నేను చూచాను. కొన్ని వర్గాలు ప్రాథమిక దశలోనే వున్న మాట నిజం. అయితే, చాలా ఎక్కువ వర్గాలు అభివృద్ధి చెందివున్నవి కూడా.

"కొండజాతులను వెనుకబడిన వారనడం పొరబాటు. కొన్ని జాతులు వారు ఇండియాలోని మరే సాధారణ ప్రజాసామాన్యకంటె అభివృద్ధి చెందివున్నారు.

"కొండజాతుల అంగ సౌష్ఠవం, ఆరోగ్యం మాత్రమేకాక వారి నిష్ఠ, ఐక్యత నన్నేతో ముగ్ధుణ్ణి చేసింది. ఏ దేశమైనా గర్వించ దగినదిగా వారు నాకు కన్పించారు.

"టిబెట్ సరిహద్దులోనివారు ఇటీవలివరకు ఒక విధమైన టిబెటన్ పరిపాలనలోవున్నారు అయితే, యిప్పుడు పెట్టి బాకీ వంటివి పోయి సందువల్ల ప్రజాతేజోమయి కృషి నాగించవలసి సందువల్ల కొండజాతివారలో కొందరిలో సంతృప్తి కానవస్తున్నది. వారి ప్రతిభావుడు పాఠశాలలు, వైద్యశాలలు, రహదారులు ఏర్పాటుచేయవలెనని నన్ను పదేపదే కోరినారు కూడా.

"అయితే టిబెట్‌ను అనుకొని వున్న కొన్ని ఇండియన్ ప్రాంతాలలోని సితిగతులను, చైనీస్ సరిహద్దులోని ప్రాంతాల స్థితిగతులను కొందరు పోల్చుతున్నారు. మన వైపు స్థితిగతులు చైనాలో అంత బాగా లేవు. మన ప్రజలు చాలామంది ఎక్కువ వేతనాలకోసం ఇండియా సరిహద్దు దాటి పోతున్నారు కూడా. చైనీయులు రహదార్లు, పాఠశాలలు మున్నగునవి నిర్మిస్తున్నారని వారు చెబుతారు. చైనీయులు భారతీయులను టిబెటన్లకంటె గౌరవంగా చూస్తున్నట్లు కూడా తోస్తున్నది."

దేశ విభజనవల్ల ఈశాన్య సరిహద్దు ప్రాంతానికి జరిగిన అపార నష్టాన్ని ప్రధాని వివరించారు.

మరికొంత స్వపరిపాలనాధికారం

కొండజాతి వారికి స్థానికంగా మరికొంత స్వపరిపాలనాధికార మివ్వవలెనంటూ పండిట్ నెహ్రూ ఇంకా యిలా పేర్కొన్నారు:

"కొండజాతివారిలో జ్ఞానతృష్ణ వున్నదిరహదార్లు వేయవలెనని, చిన్న విమానాశ్రయాలు నిర్మించవలెనని వారు కోరుతున్నారు. ఇతోధికంగా స్వపరిపాలనాధికారం వారు కోరుకొంటున్నారు కూడా. ఈ కొండజాతివారికి నీలైనంత ఎక్కువగా స్థానికంగా స్వపరిపాలనాధికార మివ్వడం అత్యంత వాంఛనీయం.

"నాగజాతివారు ప్రత్యేక రాష్ట్రం కోరడం హాస్యాస్పదం. రాజ్యాంగంలో సూచించబడిన మేరకు అక్కడి జిల్లా కౌన్సిళ్ళకు చురికొన్ని అధికారాలు ఇచ్చే విషయమై ఆలోచించగలను."

నివేదికను ముగిస్తూ పండిట్ నెహ్రూ యిలా సలహా యిచ్చారు:

"ఈశాన్య సరిహద్దు ప్రాంతంవట్ల మనం-ప్రభుత్వమేకాక ప్రజలు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అక్కడి ప్రజలతో సంబంధాలు ఉపయుక్తమైనవి, భారత సంస్కృతి వంటివను, బలాన్ని అవి వృద్ధి చెయ్యగలవు కూడా."

ట్యూన్‌సాంగ్‌లో సైనిక దళాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30— ఈశాన్య సరిహద్దు ఏజెన్సీలోని ట్యూన్‌సాంగ్ డివిజన్‌లో సైనిక దళాలను ఒకటి రెండు నిర్దిష్ట కారణా